

# తేనె మనసులు

విహారి-శాలివాహన

ఇంగ్లీషులో 'క్యూ', 'యూ' లకు ఒక ప్రత్యేకత ఉంది. విడదీయరాని విశిష్టమైన అనుబంధం ఆ రెంటిదీను. 'క్యూ' లేకుండా 'యూ' కి విలువ, ఉనికీ లేవు. ఆ రెండూ చిత్రమైన జంట.

అలాంటి జంటే శ్రీపతి, సీతాపతీను. అంటే వరుసక్రమాన్ననుసరించి శ్రీపతి క్యూ, సీతాపతి యూ.

అంతేకాక శ్రీపతి, సీతాపతుల సంబంధం ఉసిరికాయ ఉప్పు న్యాయం వంటిది. మళ్లీ ఇక్కడా ఉసిరికాయ శ్రీపతి, ఉప్పు సీతాపతి. ఉసిరికాయ కంటే ఉప్పుకు ఉన్న ప్రాముఖ్యత చాలా గొప్పది.

"ప్రాముఖ్యత ఆ రెంటిదీ గాదు. ఆ రెండూ కలిసే సమయంది. అంటే కాలంది," అంటాడు సీతాపతి.

'కాలం అంటే దేవుడు' అనే విషయం మీద అతనో సందర్భంలో ఆరు గంటల ఉపన్యాసం యిచ్చాడు!

ఈ ఉపన్యాసాలవల్ల కలిగింది కాదు వీళ్లిద్దరిమధ్యా పరిచయం.

పార్థివ చైతన్యాన్ని సమస్తమూ తనలో నింపుకుని లోకానికి వెలుగుని దానం చేయటానికి సూర్యుడు అప్పుడే బయటికి రాబోతున్న ఒకనాటి శుభోదయాన—

పదమూడంతస్తుల భవనం ముందున్న పేవ్‌మెంట్ మీద నిలబడి దిక్కులు చూస్తూ ఆత్మానందాన్ని పొందుతున్న సమయంలో సీతాపతికి తటస్థపడ్డాడు శ్రీపతి.

"నగరాల సౌందర్యం చూడాలంటే రాత్రి ఎనిమిదింటికీ, తెల్లవారుఝామున ఐదు, ఐదున్నరకీ మాత్రమే చూడాలి." అనే నిశ్చితాభిప్రాయం కలిగినవాడు సీతాపతి.

ఇలాంటి అభిప్రాయాలు, ఆనందాలు అతనికి చాలా ఉన్నాయి! అతనో ఆదర్శవాది, రసద్రష్ట, సహృదయుడూను! వీటన్నింటినీ మించి మనం గమనించవలసిన విషయం అతని జీవితం 'వడ్డించిన విస్తరి' వంటిదని.

"రూపాయకు చిల్లరుంటే ఇస్తారా?"

చిల్లరకోసం తన ఆనందాన్ని భంగపరచిన యువకుణ్ణి చిరాగ్గా ఎగాదిగా చూసేడు సీతాపతి. పొట్టిగా, బక్కపలచగా ఉన్న ఆ గిరజాలబ్బాయి ముక్కుతో మాట్లాడటం—అదీ తెలుగులో చిత్రంగా ధ్వనించి, చిల్లర లేకపోగా—అతనికి కావలసిన పావలా కాసును చేబదులిచ్చి రిక్షావాడ్ని పంపించాడు.

మరో గంటకి — మైలు దూరానికి మూడుంబావలా రిక్షా ఛార్జీ చెల్లించిన ఘనుడుగా శ్రీపతిని విస్తుబోయి చూసి, రిక్షావాడి బ్రతుకుతెరువు తెలివితేటలకి తనివితీరా నవ్వుకున్నాడు సీతాపతి.

అప్పటికప్పుడే తెల్లవారిపోవటంతో— శ్రీపతి తెలివిని గుర్తుకు తెచ్చుకుంటూ— అతన్ని తనతోపాటు రూమ్‌కు తీసుకు వెళ్లాడు సీతాపతి.

కనుకనే, ఆనాటి రిక్షావాడి తెలివితేటలు, తన తెల్లవారిన తెలివీ—తన జీవన పథాన్ని వో 'యూ' కర్వ్‌గా మార్చివేసిందని లోలోపల ఆ రిక్షా అతనికి ధన్యవాదాలు చెప్పుకుంటూ ఉంటాడు శ్రీపతి. ఆ 'కర్వ్' కి రెండు కొసలూ అతని బాల్యావస్థలోని దుస్థితి, అత నిప్పుడున్న ఉన్నత స్థితీ!

సీతాపతి దగ్గర తనావేళ చేబదులుగా తీసుకున్న పావలా తిరిగి యిచ్చేసినా, అతనికి ఆజన్మాంతం ఋణగ్రస్తుడయిపోయానని వాపోతూ ఉంటాడు శ్రీపతి, ఈనాటికి కూడా.

అతని బాధలో గల నిజాయితీని పరామర్శించి, అతన్ని ఉపశమింపజేసి, గుండెనిండా సీతాపతి పట్ల కృతజ్ఞతని నింపుకున్న అతన్ని అభినందించటం—అతని కథ విన్నవాళ్లంతా ఈనాడు చేస్తున్న పని.

* * *

శ్రీపతి చెప్పుకు పోతున్నాడు. కంఠం దాకా దుప్పటి కప్పుకుని రెండు చేతులూ గుండెలమీద పెట్టుకుని పైకి చూస్తూ పడుకుని ఉన్నాడతను.

"మావూరు వదిలి బైటికి రావటం నా కిదే మొదటిసారి. కాకుంటే, ఏ నాలు

గైదుసార్లో, పదిమైళ్లలో ఉన్న టవున్‌కు వెళ్లానేమో అంతే. తొలిసారిగా ఈ మహా నగరం రావటమంటేనే గుండె బేజా రెత్తింది. కాని వూళ్లో, ఏ భాషా సరిగా రానివాణ్ని 'నేనా ఉద్యోగమేం చేస్తాను.' వద్దనుకుని వూరుకున్నాను. కాని మా చెల్లి ఉమ ....''

శ్రీపతి ఒక్క క్షణం ఆగి దీర్ఘంగా నిట్టూర్చేడు. సీతాపతి ఆతృతగా అతని వైపు చూసేడు. నాలికతో పెదవులు తడిచేసుకుని చెప్పసాగేడు శ్రీపతి.

“ఉమ మాటంటే నాకు వేదవాక్కు. 'దుర్లభమైన అదృష్టం అంది వస్తే చేజేతులా జారవిడుచుకోవద్దు' ని పోరు పెట్టింది. మా అక్కయ్య అదే సలహా యిచ్చింది. 'ఒకరి కొకరం తోడుగా ఉంటాము. నీకేం దిగులక్కర్లేదు, వెళ్లి రమ్మ' ని. గుండెలు చిక్కపట్టుకుని, మనసును అక్కయ్యా, ఉమల దగ్గర వదిలి యీవూరొచ్చాను''

శ్రీపతి కంఠం రుద్ధమైంది. గబగబా అనేశాడు. ''నే ననుకున్నదంతా అయింది. ఏ ఆఫ్రికా అరణ్యాల నుంచో దిగుమతయినట్లున్నాడే' అన్నాడా ఇన్‌స్ట్రక్టరు నన్ను చూసి. ఇక రేపణ్ణుంచీ మిగిలినవాళ్లంతా అలాగే హేళన చేయటం మొదలెట్టారు.

శ్రీపతి గొంతు పూడుకుపోవటం గమనించిన సీతాపతి అతని కళ్లల్లో నీళ్లు కూడా తిరిగి ఉంటాయని వూహించాడు. అనునయింపుగా మాట్లాడటం మొదలెట్టేడు.

“అంతగా దిగులుపడాల్సిన అవసరమేం లేదు శ్రీపతీ! నే నున్నానుగదా, నీ కన్నివిధాలా సహాయంగా ఉండటానికి. చదువులో నువ్వు అందరికన్నా తక్కువవాడివి కావడం కంటే, నీ వాలకం, స్వభావం—ఈ రెండే నీకు యిలాంటి చిక్కుల్ని తెచ్చిపెడుతాయి. ఆయన అన్నాడని బాధపడుతున్నావే గాని, ఒక్క విషయం ఆలోచించు. యాభై మందిలో టక్ చేసుకోకుండా వచ్చింది నువ్వొక్కడివి. అందరి ముఖాలూ రాకెట్లో చంద్రమండలానికి వెళ్తున్నట్లు ఆనందిస్తుంటే—ఆ ఆనందం లేకపోతే పోనీ, అంతకు వెయ్యిరెట్ల దైన్యం, విచారం, భయం నీ కళ్లల్లో గూడు కట్టుకున్నై. ఇవన్నీ తీసెయ్! అంతమందిలో కనీసం జుట్టు కూడా సరిగా దువ్వుకోకుండా వచ్చింది నువ్వొక్కడివి అవునా కాదా ? నీకో విషయం చెప్తున్నా గుర్తుంచుకో శ్రీపతీ! మొదటిరాత్రే నా చొరవకి మరోలా అనుకోకు. మనం రేపొద్దున చేయబోయేది సమాజం దృష్టిలో కొంచెం గొప్ప ఉద్యోగం. దానికి తగ్గ డాబు, దర్పం, బేషజం మనలో ఆశించటం సంఘానికి సహజం. నేనేదో బరువుగా మాట్లాడుతున్నా ననుకోవద్దు. విలక్షణమైన నీ అవతారం చూసి జోక్ వేశా డాయన. ఐనా ఎవరో ఏదో అన్నారని బాధపడటం కంటే— వారన్నమాటల్ని మన మంచికి వాడుకోవటం అలవాటు చేసుకోవాలి. ఒక్క మాటలో చెప్పాలంటే, నువ్వు నిండైన నీవుగా మారాలి. ఇప్పుడు నీలో గొప్ప వెలితి ఉంది, తెలిసిందా ?''

శ్రీపతి మాట్లాడలేదు. తనను గురించిన ఏదో గొప్ప నిజం సీతాపతి తన కవగతం చేశాడనే భావన కలిగింది అతని మనస్సులో. ఆ భావనని కేంద్రంగా చేసుకుని ఆలోచనల సంఘర్షణ బయలుదేరింది.

పరిచయం వృద్ధిపొందకుండానే తన ఉపన్యాసంతో శ్రీపతి మనసును బాధ పెట్టానేమోననే అనుమానం కలిగింది సీతాపతికి. కాని దాన్ని అంతలోనే ప్రక్కకి నెట్టేడు. నిజమైన స్నేహితుడుగా మన దలచుకొన్నప్పుడు తన కిలాంటి మొహమాటాలు పనికిరావనుకున్నాడు. అదే విషయాన్ని పైకి చెప్పేశాడు శ్రీపతితో.

అది విని అన్నాడు శ్రీపతి. ''పైకి చెప్పలేని ఏవేవో భావాలు నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నై సీతాపతిగారూ! మీ స్నేహాన్ని పొందటం నా అదృష్టం. ఇంతకంటే ఏమీ చెప్పలేను.''

సీతాపతి మనస్సు చివుక్కుమంది. కొంచెం కోపంగా అన్నాడు. ''ఆత్మీయత పెరగాలంటే పడికట్టు పదాల మర్యాద పోవాలి శ్రీపతీ! నన్ను 'గారూ' అనక్కర్లేదు. చూశావా, అదే నీలో ఉన్న బలహీనత. ప్రొద్దుటినుంచీ నిన్ను నేను పేరెట్టి పిలుస్తుంటే నువ్వేమో 'గారే— బూరే' అని తినేస్తున్నావ్ నన్ను.''

ఇద్దరికీ సన్నగా నవ్వు వచ్చింది. నవ్వుకున్నారు. ఒక్క తృటిలో శ్రీపతికి కళ్లు చెమర్చాయి. పేరుకు తప్ప 'శ్రీ' కి విలువ లేని తన బ్రతుకును, ఎమ్మే చదువుకున్న లక్షాధికారి సీతాపతి జీవితంతో పోల్చుకుని, అతని మంచితనాన్ని అనుభవించేసరికి శ్రీపతి గుండె ద్రవించిపోయింది.

అభిమానం గౌరవంగా పెరిగి కృతజ్ఞతగా మారి, కన్నీరుగా బయటి కొచ్చింది శ్రీపతికి. అతని పరిస్థితిని గమనించనట్టుగా మీవూరెలా ఉంటుందో చెప్పు శ్రీపతీ'' అనడిగేడు సీతాపతి.

'సీతాపతికి అన్ని తెలివితేటలతోబాటు మనుష్యుల మనసులు చదవటం కూడా చేతొచ్చు' నని తెలుసుకుని విస్తుపోయాడు శ్రీపతి.

బరువుగా వూపిరి పీల్చుకుని, ముక్కుపుటా లెగరేసి ఒక్క క్షణం ఆగి చెప్పసాగేడు శ్రీపతి.

''మా వూరు కూడా మాకు తగినట్లే ఉంటుంది. అమ్మా, నాన్నా లేని నావంటి అమాయకుడిలా, ప్రపంచాన్ని చూసి బెదురుతూ, వయస్సు ముదిరినా, తనవాళ్ల సౌఖ్యం కోసం పెళ్లి చేసుకోకుండా ఉద్యోగం చేస్తున్న మా అక్క 'రమ' లా దైన్యంలో గాంభీర్యాన్ని పులుముకుని, అనురాగం ఆప్యాయత, ఆదరణా తప్ప మరేమీ ఎరుగని మా ఉమ వంటి కన్నెపిల్ల మనసులా స్వచ్ఛందంగా, నాలుగు ఏరులు నలువైపులా తనని చుట్టేస్తే జీవన వలయంగా మారిన ఆర్థిక వ్యవస్థలో చిక్కుకుని 'ఆశ' తో బ్రతుకుతున్న మాలాగా నింగికి చూపులు సారించి బిక్కుబిక్కుమంటూ ఉంటుంది. మా వూళ్లో వాళ్లకి రేడియోను గురించి చదువుకోవటమే గాని దాన్ని చూసి, విని, ఆనందించే పర్వదినం ఇంకా రాలేదు. చాలా ? ....''

సీతాపతికి ఆశ్చర్యం వేసింది. ప్రపంచమంతా నాగరికత పెరిగి, ఇంతగా అభివృద్ధి చెందుతుంటే, ఇంకా యిలాంటి కుగ్రామాలు ఉన్నాయా ! అనిపించింది. పదేళ్ల క్రితం తన వూళ్లో తను గోలీకాయలాడుకున్న చెరువుగట్టున ఈరోజు నిలిచి ఉన్న 'హోవర్ హెడ్ టాంక్', హెల్తు సెంటర్, హైయర్ సెకండరీ స్కూలు, పిల్లల పార్కు కళ్లకు కట్టినై. ఎక్కడో చదివిన వాక్యం గుర్తుకొచ్చింది.—''ఉన్నదీ అంటే లేదు అన్నమాటే. చీకటి ఉన్నది అంటే వెలుగు లేదనే ....'' దీన్నిబట్టి అభివృద్ధి ఉన్నదీ అంటే లేదు అని కూడా అర్థమున్నమాట !

శ్రీపతి అవులింతకు ఆలోచనని త్రెంచి ''మరి మీ అక్కయ్య.....'' అని అర్ధోక్తిలో ఆపేడు సీతాపతి.

''మూడు మైళ్ల దూరంలో ఉన్న హైస్కూల్లో ఎస్సెల్సీ ప్యాసై, ట్రెం

వెంగూ అంటు, మా వూళ్ళో ఉన్న ఏకైక ఎలిమెంటరీ స్కూల్లో రెండో టీచర్‌గా పనిచేస్తున్నది. ఏటా వచ్చే పది బస్తాల ధాన్యానికి మా అక్క నెలనెలా తెచ్చే డెబ్బయి రూపాయల నంజుడు .... ఇక గూడంటావా, ఉంది వో బంగళా.''

''మరి మీ చెల్లి ....?''

''మా చెల్లి ఏమీ చదువుకోలేదు. కాని, మా అక్కయ్యను మించిన లోకజ్ఞానం, తెలివితేటలూ మా ఉమ కున్నాయి. దాని చలాకీతనమే వేరు. చదువుకోలేదన్నమాటే గాని మా అక్కయ్య ద్వారా, నా ద్వారా ఎన్నెన్నో విషయాలు అడిగి తెలుసుకుంటూ ఉంటుంది. ఆఁ .... పైగా వట్టి వాగుడు కాయ .... ఉమంటే నా ప్రాణంలో ప్రాణం. అక్కకూ అంతే.''

ఈమాట లంటూన్నప్పుడు శ్రీపతి కంఠస్వరంలోని ఉద్వేగం, మాటల్లోని ఆవేశం పసిగట్టిన సీతాపతి, శ్రీపతి కళ్ళల్లో వెలిగిన వెలుగునూ తన కళ్ల ముందు చిత్రించుకో గలిగేడు. 'తోడ బుట్టినవాళ్ళులేని దురదృష్టవంతుడ్ని. ఆ మమత, అనుభూతి అలాంటివి కాబోలు!' అనిపించి నిట్టూర్చేడు.

క్షణాల తర్వాత శ్రీపతిని పిలిచేడు—''రేపు ఉదయం పారిస్‌కు పోయుద్దాం...'' అంటూ.

శ్రీపతి నుంచి సమాధానం రాలేదు. అతని వూహల్ని, తన్మయతని, భంగం చేయుటం ఇష్టంలేక నిద్రకు ఉపక్రమించాడు సీతాపతి.

*   *   *

శ్రీపతికి అదొక వింత అనుభవంగా ఉంది. బస్ స్టాపులో నిలబడి వచ్చే పోయే వాహనాల్ని, మనుషుల్నీ చూస్తుంటే అతనికి ఆశ్చర్యంగా ఉంది. అందులోనూ స్కూటర్లమీద జంట జంటలుగా వెళ్లే స్త్రీ పురుషుల్ని చూస్తుంటేను, బస్సు కోసం పడిగాపులు పడుతూ, కొంపలు మునిగిపోతున్నట్లు, పుస్తకాలు తిరగేస్తున్న కాలేజీ స్టూడెంట్సుని చూస్తుంటేను అతనికి అదోలా అనిపించింది.... మద్రాసు నగరంతో పోల్చుకుంటే వాళ్ల వూరు వూరు కాదనిపించటంలో ఎంత నిజమో, ఇక్కడ తిరిగే జనంతో పోల్చుకుంటే తమ వూళ్లోవాళ్లు మనుష్యులే కారన్నది అంత నిజమనిపించింది.

ఈ వింతలన్నిటిలోకీ వింతయినది — అతను 'పారిస్ కార్నర్' ని చూడటం. సీతాపతితో కలిసి, బస్సు దిగగానే అన్నాడతను. ''ఇదే ది గ్రేట్ పారిస్ కార్నర్'' అని—శ్రీపతి చుట్టూతా పది నిముషాలు పరికించాడు. అతని వూహల్లో అతను వూహించుకున్న పారిస్ కార్నర్ వేరు. అందులో అదొక పెద్ద కూడలి. ఒక రోడ్డు అక్కడ మలుపు తిరుగుతూ ఆరంత స్తుల వో పెద్ద భవంతిని చుట్టి వెళ్తూ ఉంటుందనీ, ఆ భవంతికి సరిగ్గా ఎదురుగా మరో తార్రోడ్డు పారాడుతూ ఉంటుందనీ, అతని భావనా చిత్రణ. కాని అతను చూస్తున్నది వేరు.

మద్రాసును గురించి వూహించుకున్నవన్నీ యిలాగే ఉన్నాయతనికి. ఆ నగరం వింతలు చెప్తూ, చూడవలసినవి చూపుతూ శ్రీపతిని త్రిప్పేడు సీతాపతి. హైకోర్టు, లైట్ హౌస్, చూసిన తర్వాత రూమ్‌కు బయల్దేరేరు. మధ్యలో సీతాపతి ఒక బట్టల దుకాణంలోకి దారితీసేడు.

షాపు లోపలికి వెళ్లిన తర్వాత గాని అసలు విషయం తెలియలేదు శ్రీపతికి. ''నా దగ్గర డబ్బులేదు. పైగా ఈ ఆడంబరాలన్నీ నాకు నచ్చవు. నాకొద్దు'' అని గట్టిగా చెప్పేడు.

''చినిగిన పైజామాతో రోడ్లు వూడడమేం దేశసేవ కాదు గానీ, రావోయ్. డబ్బు కోసం కట్టి పడేయర్లే నిన్నిక్కడ.''

సీతాపతి మాటలకి ఎదురు చెప్పటానికి సాహసించలేకపోయాడు శ్రీపతి. బిల్లు రాయిస్తే డెబ్బయిఆరు రూపాయలయింది —రెండు జతలు.

క్లాసుకు వెళ్లి కూర్చున్నాడన్న మాటే గాని ఆలోచనంతా గుడ్డలమీదే ఉంది శ్రీపతికి. సీతాపతి ఔదార్యం అతన్ని చాలా ఇరుకున పెట్టింది. అతని ప్రవర్తన కూడా అప్పులకంటే ఎక్కువగా ఉంది. అరవై రూపాయలతో ఆ వూళ్లో దిగిన తనకు తిండీ బట్టా అన్నీ అమరుస్తున్న ఆపద్బాంధవుడైనాడు సీతాపతి.

ఇన్‌స్ట్రక్టర్ శ్రీపతి పరధ్యానాన్ని తదేకంగా పరీక్ష చేస్తూ ఉండటం గ్రహించి అతన్ని మోచేత్తో కుదిపేడు ప్రక్కనే కూర్చున్న సీతాపతి. శ్రీపతి తెప్పరిల్లుకొనే సరికి ఏదో నిర్వచనాన్ని చెప్పమని అడగనే అడిగాడు ఇన్‌స్ట్రక్టర్.

శ్రీపతి లేచి నుంచున్నాడు. కాళ్లూ చేతులూ జావకారిపోయి. ముఖంనిండా చెమట క్రమ్మింది. నోట మాట రాలేదు. పరాకు చిత్తగించినందుకు శ్రీపతిని హెచ్చరికచేసి పాఠంలోకి వెళ్లిపోయాడు ఆ పెద్దమనిషి.

శ్రీపతికి తల కొట్టేసినట్లయింది. కడుపులో ఏదో బాధ మొదలైంది.

—పదకొండున్నర కాగానే వో పది నిముషాల విరామం ఉంటుంది. అందరూ సరదాగా మాట్లాడుకుంటూ బయటికి నడిచేరు, జేబుల్లోని ఖరీదైన సిగరెట్ పాకెట్లు చేతుల్లోకి తీసుకుంటూ.

శ్రీపతికి వాళ్లందరూ అంత సరదాగా, సంతోషంగా ఉన్నందుకు ఉక్రోషం వచ్చింది. సన్నగా తనలో తను ఏదో గొణుక్కుంటూ వసారాలో తారట్లాడ సాగేడు. ఇతని వాలకాన్ని గమనిస్తూ అమూల్యమైన ఆ విరామ సమయంలో ఐదు నిముషాలు వెచ్చించాడు సీతాపతి.

''తీరిగ్గా రాత్రికి ఆలోచించవచ్చు గానీ, పద, కాఫీ త్రాగివద్దాం.'' అన్నాడు.

''నా కక్కర్లేదు.'' విసుగ్గా, దృఢంగా ఉంది శ్రీపతి సమాధానం. ఇది విని, చిరునవ్వు నవ్వుతూ సీతాపతి నుద్దేశించి ప్రక్కనే ఉన్న వో మిత్రు డన్నాడు. ''ఆయనంతా ఘనపదార్థపు వ్యక్తి. మీరు రండి. పోదాం.''

శ్రీపతి ఉడికిపోయాడు. ఏదో అనాలని గట్టిగా ప్రయత్నించాడు. కానీ అనలేకపోయాడు. సీతాపతి శ్రీపతి అవస్థ గ్రహించి చేత్తో అతన్ని ముందుకు నడిపించేడు. ''కాఫీ అలవాటు చేసుకోండి ఇక్కడ కాలం గడవదోయ్'' అంటూ ముందుకు సాగేడా మిత్రుడు.

సీతాపతితో కాంటీన్‌కు పోక తప్పలేదు శ్రీపతికి.

మధ్యాహ్నం ఒంటిగంటకు ఇద్దరూ కలిసి రూమ్‌కొచ్చి భోజనం పూర్తిచేశారు. సీతాపతి ఎక్కడో పనుందని వెళ్లేడు, అటునుంచి క్లాసుకు హాజరవుతానని. ఆఫీసుకు చేరటానికి శ్రీపతి ఏ నెంబరు బస్సెక్కి, ఎక్కడ దిగాలో అంతా వివరంగా చెప్పి వెళ్లాడు సీతాపతి. కాని శ్రీపతికి ఆరోజు మనసు మనసులో లేదు. సిటీలో బస్ ఛార్జీల క్రింద ఎక్కువగా ఖర్చవుతోందని కోపమొచ్చి, నడిచే వెళ్లాలని తీర్మానించుకున్నాడు.

ఫలితంగా రెండింటికి రూమ్ నుంచి బయలుదేరినవాడు మూడుంబావుదాకా తిరిగి



సొగసైన కురులు

రీటా

ఏపుగా, అందంగా జుట్టును పెంచుతుంది

ఒకరి శిరోజ సౌందర్యంచూచి మరొకరు ఇక ఎంతమాత్రం అసూయపడవలసిన అవసరం లేదు. రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి.




విటో కంపెని, మద్రాసు 1

R-22 TG



రిజిష్టరు నెం 2174 ✦ స్థాపితము 1938.

అసలు బంగారు రేకు కవరింగు చేయబడిన

# శ్రీస్వదేశి ఆభరణములు

అందమునకు ✦ గ్యారంటీకి మాప్రత్యేకత



కేటలాకు ఉచితం.

శ్రీస్వదేశి గోల్డు కవరింగు వర్క్సు

H.O. చిలకలపూడి P.O. ✦ కృష్ణాజిల్లా.



## సలహా

కోల్పోయిన ఆనందం, బలం, శక్తిని తిరిగి ఇచ్చేందుకు ఆహ్లాదకరమైనది. నరాలబలంకు పైపూతకు వాడే తైలం. 1 సీసా రు 11-50 స్పెషల్ రకం అర్జంటు గుణంకు రు. 27/- ఎడ్వాన్సు పంపుతూ జవాబుకు కవరు పంపాలి.

డాక్టర్ రత్నం సన్స్,

Sex Specialists (Estd 1904)

అజంపురా మార్కెట్ వద్ద, మలక్‌పేట బిల్డింగ్స్,

హైదరాబాద్ 36 (ఆంధ్రప్రదేశ్)


# తేనెమనసులు

తిరిగి దారితప్పి, గత్యంతరంలేక అర్ధ రూపాయ రిక్షాకి చెల్లించి ఆఫీసుకు చేరుకున్నాడు.

శ్రీపతి ఏ అవస్థకు గురయినాడో వూహించగలిగిన సీతాపతికి అతనిమీద జాలి వేసింది గాని, ఒక అవర్ అయిన తర్వాత వచ్చిన ట్రైనీ మీద ఇన్‌స్ట్రక్టరుకు కోపమే వచ్చింది.

అవమానాన్ని అరటిపండులా మింగేస్తూ తల వంచుకోవటం తప్పలేదు శ్రీపతికి. సీతాపతి ప్రక్కన లేకుంటే తన పని 'ఖాళీ' యే నన్న విషయం తెలుసుకున్నాడు తనావేళ. ఈ సత్యానికి తార్కాణంగా ఆవేళ మరో ఉదంతమూ జరిగింది.

మిత్రుడి బాధని ఉపశమింపజేసేందుకు సినిమా కార్యక్రమం వేసేడు సీతాపతి. అందులోనూ అది ఇంగ్లీషు సినిమా. శ్రీపతికి జీవితంలో తొలి అనుభవం— ఇంగ్లీషు సినిమా చూడటం.

మరో లోకంలో గడిపినట్లయింది శ్రీపతికి సినిమా చూస్తున్నంతసేపూ. జీవితంలో తను తెలుసుకోవలసినవి చాలా ఉన్నాయనిపించింది. మనస్సులో అదో రకమైన జిజ్ఞాస రేకెత్తింది. సినిమా వదలిన తర్వాత జనం రద్దీలో సీతాపతీ, శ్రీపతీ విడిపోయాడు. హాలుకు కొద్ది దూరంలో శ్రీపతి మిత్రుడికోసం నిరీక్షిస్తూ నిల్చున్నాడు. అంతే ..... మర్నాడు ప్రొద్దున సీతాపతిని ఫోన్‌చేసి పిలిపించుకుని పోలీస్ లాకప్‌లో నుంచి బయటపడ్డాడు. తీరా విషయ మేమిటంటే - నగర పారిశుద్ధ్యాన్ని గురించి బొత్తిగా తెలియని శ్రీపతి న్యూసెన్స్ కేస్‌లో ఇరుక్కున్నాడు.

ఈ సంఘటన జరిగిన తర్వాత శ్రీపతికి సీతాపతిని వదలి తిరగటానికే భయం పట్టుకుంది. ఆఫీసుకు రావటం నుంచీ అన్ని పనుల్లోనూ ఇద్దరూ కలిసి తిరగటం మొదలెట్టేరు.

మూడు నెలల ట్రైనింగులోనూ ఒక నెల గడిచింది. ఈ నెలరోజుల్లోనూ మరి కొన్ని అనుభవాల్ని పొందేడు శ్రీపతి. వాటిల్లో ముఖ్యమైనవి రెండు. ఒకటి పన్నెండు అంతస్థుల 'ఎయిర్ కండిషన్డ్' భవనం మీదకి లిఫ్ట్‌లో వెళ్లి అక్కడ్నుంచీ మద్రాస్ నగరాన్ని చూడటం, రెండవది తన వూహా చిత్రణకు విరుద్ధంగా ఉన్న బీచ్‌ని తిలకించటం. సముద్రాన్ని గురించి వో నికరమైన అభిప్రాయం ఉండేది శ్రీపతికి. అదేమంటే వాళ్ల వూరి ప్రక్కన ప్రవహించే గుండ్లకమ్మలాగే రెండు ఒడ్డులూ కనబడతాయని. అంతేగాక, అది ఏదో ఒక దిశ నుంచి మరో దిశకు ప్రవహిస్తూ ఉండాల్సిందేనని అతని నమ్మకం. వీటిలో ఈ ఒక్క లక్షణమూ అతను చూసిన సముద్రానికి లేకపోవటం వింతగానే అనిపించిందతనికి. తన వూహా రూపాన్ని గురించి శ్రీపతి సీతాపతికి చెప్పినప్పుడు అతను శ్రీపతి అమాయకపుటూహకు నవ్వుకున్నాడు.

ఆరోజు.....

అర్ధరాత్రి ఎందుకో నిద్ర మెళుకువచ్చి లేచాడు సీతాపతి. రూమ్‌లో 'జీరో వాట్ బల్బు' వెలుగుతూనే ఉంది. అలారం టైంపీస్ టిక్కు టిక్కుమంటూ పన్నెండుం బావుని సూచిస్తూనే ఉంది. ప్రక్కకు తిరిగి చూస్తే శ్రీపతి పక్కమీద లేడు.

సీతాపతి ఆశ్చర్యపోయాడు. క్షణం సేపు అతని మనస్సులో రకరకాల సందేహాలు కలిగినై. లేచి గది బయటికి నడిచేడు.

డాబా పిట్ట గోడపైన మోకాళ్లమీద తల ఆనించి కూర్చుని ఉన్నాడు శ్రీపతి.

సీతాపతి నెమ్మదిగా, అతని దగ్గరగా వెళ్లి భుజంమీద చెయి వేశాడు. శ్రీపతి ఉలిక్కిపడి తలెత్తేడు.

శ్రీపతి ముఖాన్ని చూసి గతుక్కుమన్నాడు సీతాపతి. ఏదో అడగాలనిపించింది కాని, ఎలా అడగాలో, ఏం మాట్లాడాలో అర్థంకాలే దతనికి.

శ్రీపతి కొంచెం తేరుకుని ముఖం తుడుచుకుని ప్రక్కకు తిరిగేడు, కాని అతని చెంపల వెంట చారలు కట్టిన కన్నీళ్లని మాత్రం తుడుచుకోలేకపోయాడు.

"ఏం జరిగిందీ శ్రీపతీ!" ప్రేమ, ఆప్యాయతల కంటే వాత్సల్యం ధ్వనించిందంటే బాగుంటుంది సీతాపతి ప్రశ్నలో.

ఈ అనునయింపుతో మనసులో బాధ నంతా బయటికి తోడినట్లయింది శ్రీపతికి. పెదవులు వణికినై. ముక్కుపుటాలు ఎగిరెగి

రుద్ధమైన కంఠంతో అన్నాడు. "ఉమ మీద పీడకల వచ్చింది సీతాపతీ! నా మనస్సేమీ బాగాలేదు. ఒక్కసారి ఇంటికి పోయి రావాలనిపిస్తోంది."

సీతాపతి తేలిగ్గా వూపిరి పీల్చుకున్నాడు. 'హాస్, ఇంతేనా' అని మనసులో అనుకున్నాడు, పైకి అనేస్తే శ్రీపతి బాధ పడతాడని.

కొద్ది క్షణాలైన తర్వాత, శ్రీపతి మనస్సు బాగుచేయాలని అనేకవిధాల ప్రయత్నించాడు. కాని శ్రీపతి మాత్రం చలించలేదు. తహతహ లాడిపోతున్న తన హృదయాన్ని, ఆవేదనని, బెంగను, అత్న తను సీతాపతి ముందుకు కుప్పబోసేడు.

సీతాపతికి జాలి కలిగింది శ్రీపతి అవస్థ చూసేసరికి. రెండు గంటల బండికి వెళ్లటానికే నిశ్చయించుకున్నారు. దానికి అవసరమైన ప్రయత్నాలన్నీ చేయటం ప్రారంభించారు.

—మర్నాడు. ఒంటిగంటకి శ్రీపతి స్వగ్రామానికి ఏడుమైళ్ల దూరంలో ఉన్న టౌన్‌లో దిగేరు ఇద్దరూ. అక్కణ్నుంచి దేవుడొచ్చినా వీళ్ల వూరు నడిచే వెళ్లాలి. కనుక ఇద్దరూ నడవటం మొదలెట్టేరు.

సగం దూరం వచ్చేసరికి తుంపరలా వర్షం కురవటం మొదలైంది. మూడు గంటల్లో ఐదుమైళ్ల దూరం నడిచి కొండ మలుపు తిరిగేరు.

ఎదురుగా ఉరవళ్లు పరవళ్లుతో పారుతున్న ఏరును చూసేసరికి శ్రీపతి కాళ్లు చచ్చుపడినై. నిస్సహాయంగా అలాగే ఉస్సూరుమంటూ కూర్చుండిపోయాడు—ప్రక్కనే ఉన్న పాడుబడిన దేవాలయ మండపంలో. సీతాపతీ కూర్చున్నాడు సుళ్లుతిరిగే నీటి ప్రవాహాన్ని తిలకిస్తూ.

"చేతికి అందిన పండును తీసుకోబోతున్న తరుణంలో కొమ్మ చెయిజారినట్లయింది చూశావా సీతాపతీ! నా బ్రతుకే ఇలా ఉంది. ఇంత ఆత్రంగా పరుగెత్తుకొస్తే ఇదీ జరిగింది. ఏరు పోటు తీస్తే తప్ప మా వూరికి పోయే యోగం లేదు. మిగిలిన మూడు దిక్కులూ ఇలాగే ఉంటై." బాధగా అన్నాడు శ్రీపతి.

సీతాపతికి మనసు కలచినట్లయింది. పెటిన పాతిక రూపాయలు, పడిన శ్రమా అంతా దండగే. ఆ దగ్గరలో ఉన్న వాళ్లని విచారిస్తే తెలిసింది. ఏరు క్రితం రాత్రే వచ్చిందని నాలుగు రోజుల వరకూ తగ్గదనీ.

అడిగింది లేదన్నప్పుడు ఏడ్చే పసిపిల్లాడిలా, శ్రీపతికి ఏడుపొచ్చింది.

ట్రైనింగ్‌లో రెండు రోజులు సెలవు పెట్టటమే కూడనిపని ఆ శాఖ రూల్స్ ప్రకారం. అర్ధరాత్రి వెళ్లి ఆ ఇన్‌స్ట్రక్టర్‌కి అరవై కారణాలు చూపితే దయతలచి 'సరే' అన్నాడు. దాన్ని సద్వినియోగపరమకోలేకపోగా, ఇంకా రెండు రోజులు పొడిగించడం జరిగితే వచ్చిందన్న ఉద్యోగానికి పురిట్లోనే సంధికొట్టే ప్రమాదముంది. కనుక తిరిగి వెళ్లటమే శ్రేయస్కరం.


ఆలోచనని ఒక గమ్యానికి తెచ్చి అదే మాట శ్రీపతితో అన్నాడు సీతాపతి. నిస్సహాయ స్థితిలో మవునాన్నే ఆశ్రయించాడు శ్రీపతి.

సాయంత్రం దాకా అక్కడక్కడా తిరిగి చల్లటి, తియ్యటి ఏటి నీటితో మండుతున్న మనసును దేహాన్ని చల్లబడేసి తిరుగుముఖం పట్టేరు ఇద్దరూను.

దారిలో శ్రీపతి స్వవిషయాల వివరాల్ని మరికొన్నిటిని అడిగి తెలుసుకున్నాడు సీతాపతి. అయితే, ఉమని తలచుకొని తనలో తను ఆనందాన్ని అనుభవించటమే గాని, ఆమెను గురించిన విశేషాలేమీ చెప్పలేదు శ్రీపతి, సీతాపతికి. 'ఉమ'అంటే ఏవేవో వింత వింత అభిప్రాయాలు కలిగిన మనస్సు పరవశించి, తీయతీయగా భావనలు సాగటంతో, ప్రత్యేకించి ఆమెను గురించి ఏమీ అడగలేకపోయాడు సీతాపతి కూడా. ఆ ప్రయాణం అలా ముగిసింది.

* * *

ఆధునికమైన పద్ధతులను, అలవాట్లను విస్మరించి, వాటికి దూరంగా ఉండాలని ప్రయత్నించటం 'అభివృద్ధి'ని నిరోధించటమేనని, కనుక నిత్యమూ పరివర్తన చెందే సామాజిక వ్యవస్థని అర్థం చేసుకోవాలంటే, సాహిత్యమే శరణ్యమనీ, అందునా ఆధునిక ఆంగ్ల సాహిత్యం చదివితీరాలనీ చెప్పిన సీతాపతి మాటల్ని శ్రీపతి ఖండించాడు.



"నీ మాటల్ని నేను పూర్తిగా అంగీకరించలేను. సాహిత్యమనేది దేశానికి పరిమితమైంది. కాకపోయినా, మన దేశకాల పరిస్థితుల్ని తెలుసుకోవటానికి మన సాహిత్యమే చదవాలి గాని, ఆ పాశ్చాత్య సాహిత్యాన్ని చదవటం ఎందుకు ?" అన్నాడు.

"అలా కాదు. ఆ సాహిత్యంలో అందాలు ఎక్కువ. ఉదాహరణకు షేక్స్‌పియర్..."

"మాట మాటకూ షేక్స్‌పియర్ నాటకాలంటారు, వాటిలో అంత గొప్పదనం ఉందని నే ననుకోను."

"ఏ నాటకాలు చదివేవు నీవు ?"

"నేనేమీ చదువలేదు."

"ఏమీ చదవకుండానే అలా మాట్లాడవద్దు. అన్నీ చదువు. అప్పుడు చెబుదువు గాని."

శ్రీపతి మాట్లాడలేదు. అతను ఎప్పుడూ అంతే. మంచైనా చెడ్డైనా ఏదేనా సలహా చెప్తే, చేస్తాననడు, చేయననడు.

*　　*　　*

ట్రైనింగ్ పూర్తయింది. అదృష్టవశాత్తు, శ్రీపతినీ, సీతాపతినీ ఒకే

# తేనెమనసులు

వూళ్లో ఒకే ఆఫీసుకు బదిలీ చేశారు. ఉద్యోగస్థులుగా సీతాపతి స్నేహాన్ని, సాహచర్యాన్నీ అలాగే పొందుతూ ఉండటాన్ని శ్రీపతి ఎంత అదృష్టంగా భావించాడో శ్రీపతి స్నేహాన్ని అంతకంతగా వాంఛించాడు సీతాపతి.

ఆఫీసులో ఉద్యోగంలో ప్రవేశించిన రోజు నుంచీ, వాళ్లిద్దరూ ఎడబాయని జంటగా కాలం గడపసాగేరు.

నెల తిరిగేసరికి వో వార్త వాళ్ల చెవిన బడింది—పై ఆఫీసు ఉత్తరువు ద్వారా—పర్వీసు నిబంధన లేకుండా, ఏవో మూడు పరీక్షలు ప్యాసయితే ఉన్నత పదవికి అవకాశం లభిస్తుందనేది విషయం. ఉత్సాహవంతులైన యువకులంతా దీక్షగా పరీక్షలకు చదవటానికి సమాయత్తం కాసాగేరు.

శ్రీపతి మాత్రం తన కంతటి గొప్ప పదవులమీద ఆశ లేదని, అథవా ఉన్నా, తనవంటి యస్సెల్సీ వాడు ఆ పరీక్షల్ని ప్యాసు కాలేడని ముడుచుకు కూర్చున్నాడు. సీతాపతికి అతనిమీద కోపం వచ్చింది. బ్రతుకులో ఏదో ఒకటి సాధించాలనే ఆశ లేనప్పుడు జీవితం ఎడారిలా తయారవుతుందనీ, మనం చేసే పనుల ఫలితాలు మన చేతుల్లో లేవనీ, శ్రీపతి చెవుల్లో గూడు కట్టుకుని పోరేడు సీతాపతి.

వారం రోజుల తర్వాత కనిపించి "నేనూ పరీక్షలకు చదువుతున్నాను" అన్నాడు శ్రీపతి.

కాలం పరుగులు తీస్తుంటే, శ్రీపతి—సీతాపతుల మధ్య అనుబంధం దగ్గర కాసాగింది. పైకి అమాయకత్వం మూర్తీభవించిన శ్రీపతి తన మేధస్సులోపలి బుద్ధికుశలతను ఉపయోగించుకుని పరీక్షలు పూర్తిచేశాడు. ఇదమిద్ధమైన కారణాలు లేకుండానే చివరి పరీక్ష పోయింది. సీతాపతికి.

శ్రీపతి ప్రమోషన్‌మీద విశాఖపట్టణం బదిలీ అయి వెళ్లేటప్పుడు కంట తడి బెట్టేడు సీతాపతి.


"దేవుడిలాంటి నిన్ను వదలి వెళ్లాలంటే ఏదో నరకానికి పోతున్నట్లుంది సీతాపతీ" అని పరితపించాడు శ్రీపతి.

బరువెక్కిన గుండెలతో వీడ్కోలిచ్చుకున్నారు పరస్పరం. శ్రీపతి వెళ్లేటప్పుడు నిండు హృదయంతో అతనన్న మాటలో సీతాపతి చెవుల్లో మ్రోగసాగాయి చాలాకాలంవరకూ. "అడవిలో ఒంటరిగా తిరిగే జంతువులాంటి నన్ను మనిషినిచేసి, ఒక ఉనికిని, వ్యక్తిత్వాన్ని కలిగించావ్ సీతాపతీ ! నీ ఋణం ఈ జన్మలో తీర్చుకో గలిగింది కాదు."

దానికి తను నవ్వుతూ యిచ్చిన సమాధానమూ గుర్తుకొస్తూనే ఉంటుంది సీతాపతికి. "ఒక యింటివాడ్ని కూడా చేసేస్తే నా బాధ్యత తీరినట్లుండేది."

*　　*　　*

"మామ్ నవలల్లో 'ది పెయింటెడ్ వీల్' నాకు బాగా నచ్చిన నవల. అలాగే ప్రీస్ట్లీ 'త్రీ టైమ్స్ ప్లేస్' లో చివరిది 'ఐ హావ్ బీన్ హియర్ బిఫోర్' అనే నాటకమూ నచ్చింది. మిగిలిన పెద్ద రచయితల్లో ఎక్కువగా నచ్చేవి హార్డీ 'టెస్'



"సార్ ఇక్కడ చిన్న పెన్నులు దొరుకుతాయా?"

రవీంద్రుడి 'గోరా', ఆస్టిన్‌ది 'ప్రైడ్ అండ్ ప్రిజుడీస్' ''

"ఐతే అమ్మాయ్, మూడేళ్లల్లో ఇన్ని ఇంగ్లీషు నవలల్ని చదివే వంటున్నావ్ తెలుగు సాహిత్యం పెద్దగా తెలియదను కుంటాను."

ఆమె గలగలా నవ్వింది. "మీరు బలే పొరబడ్డారు. ఈ నవలలన్నీ నేను చదవ లేదండీ! మా అన్నయ్యచేత చదివించాను. వాడే నాకు వీటి సంగతంతా వివరాలతో సహా చెప్పేడు."

"ఓహో! అదా సంగతి !!"

కొన్ని క్షణాల నిశ్శబ్దం తర్వాత ఆమె మొదలెట్టింది. "చూడండి మాష్టారూ! మీరేమీ అనుకోనంటే ఒక్క టడుగుతాను."

"అడుగమ్మా. దానికేం ?"

"మీరు కాలేజీలో ఒక శాఖ కంతటికీ అధిపత్యం వహిస్తూ, గొప్ప రచయితగా, విమర్శకుడుగా పేరు తెచ్చుకున్నారుగదా. ఒక్కొక్క సాహిత్య ప్రక్రియను తరచి, తరచి కొన్ని లక్షణాలను, స్టాండర్డ్సునీ మీ వ్యాసాల్లో నిర్దేశిస్తారు గదా...."

"ఏదో, అదో పరిశ్రమ. మనసుకు కొంత ఉల్లాసంగానూ ఉంటుంది."

"మరి మీరు ఏ నవలో, కథో, కావ్యమో వ్రాసేటప్పుడు ఆ విలువల సంగతి మర్చిపోతారేం ?"

వెంటనే ఒక్క క్షణంపాటు గంభీరమైన వాతావరణం ఏర్పడింది.

రైలు శబ్దంచేస్తూ కూతవేసి, సాగిపోతూనే ఉంది.

ఆ పెద్దమనిషి గొంతు సవరించుకొని ఏదో మాట్లాడటం మొదలెట్టేడు, అక్కడ్నుంచీ సంభాషణ తెలుగు సాహిత్యంమీద తెలుగుజాతి ఔన్నత్యంమీద సాగింది.

రైలు ఏదో స్టేషన్లో ఆగింది.

"నిండుకుండలా తొణక్కుండా, పెదవి విప్పకుండా కూర్చుంది, మీ అక్కయ్య."

"పదిమంది బదులూ నేను మాట్లాడుతాను గదండీ. వాగుడుకాయని. మా అక్క తత్వమే అంత. కలుపుగోరుతనం తెలీదు."


ఆమె మళ్లీ వీణ మీటినట్లు నవ్వి "అంతేగదూ రమా ?" అంది—

మగతనిద్రలో ఈ సంభాషణంతా వింటున్న సీతాపతి ఉలిక్కిపడి లేచి కూర్చుని లోలోపల ఉచ్చరించాడు 'రమ!' శ్రీపతి అక్కయ్య రమ జ్ఞాపకం వచ్చింది. ఒకవేళ అవిడేనేమో ఈ రమ. అయితే ఇంతవరకూ గలగలా మాట్లాడుతూ ఉంది ఉమా ?

ఉత్సుకతని ఆపుకోలేక పై బెర్తుమీద నుంచీ తల వంచి సరిగ్గా తన క్రింది బల్లమీద కూర్చున్న ఇద్దరు యువతుల్నీ చూసేడు.

పాల నురగవంటి తెల్ల షిఫాన్ చీరె కట్టుకుని, ఆ తెలుపును మించిన ధవళ తని నింపుకున్న పలువరుసను తళుక్కు

శక్తివంతమైన ఫ్రెంచి ఔషధం తిరిగి లభ్యమౌతున్నది!




రక్తాన్ని శుద్ధిచేసి. బాధ కలిగించే వాటినుంచి కాపాడుతుంది. కాళ్ల పగుళ్లు, ఇంకా అనేక రకాలైన చర్మవ్యాధులు ఎగ్జిమా. మొటిమలు. చెమటకాయలు. పెచ్చు లేవడం. పుండ్లు మున్నగునవి చాలావరకు రక్తంలోని దోషంవల్లనే సంభవిస్తవి.
ఇలాంటి వ్యాధులు ఏదో పైపూతలు పూసినంత మాత్రాన తగ్గిపోగలవనుకుంటే చాలా సందర్భాలలో అలా జరగదు. ఒకవేళ పూతలకు తగ్గినట్టు తగ్గినా, వెంటనే మళ్లీ అవి వస్తూ వుంటవి. అందుచేతనే కొంతమంది ఏళ్లతరబడి ఎగ్జిమా, చెమటకాయలు. మొటిమలు. కాళ్లపగుళ్లు. పుండ్లు మున్నగువాటితో బాధపడుతూ వుంటారు. ఇలాంటి వ్యాధులన్నింటికి అసలు కారణం రక్తదోషమే.
రిచ్‌లెస్ బ్లడ్‌ప్యూరిఫైయర్ సేవిస్తే అది ఎంత చక్కగా పనిచేయగలదో మీకే ఆశ్చర్యం కలిగిస్తుంది. శరీరం అడుగున వుండే గ్రంధు లన్నింటినీ పరిశుభ్రం చేయడమేగాక, మీ రక్తం అత్యంత పరిశుభ్రమౌతుంది. శరీరంపైనవుండే మచ్చలు, ఇతరత్రమైనవన్నీ కూడా అదృశ్యమై పోయి మీ శరీరం తిరిగి ఆరోగ్యప్రదమైన కాంతులీనుతూ వుంటుంది.
రిచ్‌లెస్ లాక్సటీవ్‌ను, గల్లాప్ ఆయింట్‌మెంటునుకూడా వాడండి. కెమిస్టులందరివద్ద, స్టోర్‌లలోను కలవు. వివరాలు తెలిపే కరపత్రాన్ని అడిగి తీసికోండి.

రిచ్‌లెస్
బ్లడ్ ప్యూరిఫైయర్

ఇండియా అంతటా ఏజెంట్లు కావాలి. ఈ విలాసానికి వ్రాయండి :
ఇండియాలో సోల్ డిస్ట్రిబ్యూటర్స్
మహేశ్వరీ జనరల్ స్టోర్స్
19/35, పెద్దబజారు, కోయంబత్తూరు-1.
KP MG-1

మనిషినూ, నవ్వుతోంది. అప్పటివరకూ మాట్లాడిన వ్యక్తి ఆవిడే కాబోలు. ఆమె ప్రక్కగా దీర్ఘాలోచనా నిమగ్నురాలై తపస్వినిలా గంభీరంగా కూర్చుంది 'రమ.'

శ్రీపతి అక్కా, చెల్లెలు వీళ్ళేనా? అయితే శ్రీపతి ఇంగ్లీషు సాహిత్యమంతా చదివేడన్నమాట. చదివి, చెల్లెలికి సారాంశమంతా చెప్పి ఉండాలి. విన్న పరిజ్ఞానంతోనే ఉమ యింతగా మాట్లాడిందంటే శ్రీపతి ఎంత సాకల్యంగా వాటిని చదివేడో అర్థమవుతోంది. సీతాపతి ఆలోచనలు కట్టిపెట్టి క్రిందికి దిగి, వాళ్ళ కెదురుగా ఉన్న బల్లమీద ఆ పెద్దమనిషి ప్రక్కగా కూర్చున్నాడు.

రమ కళ్ళల్లోని కాంతికి, ముఖంలోని తేజస్సుకు, శరీరపు బంగారు రంగు మెరుపుకూ విచలితు డైనాడు సీతాపతి. ముగ్ధమోహన మూర్తిగా గోచరించిందామె. కొద్దిసేపు తటపటాయించి అడిగేడు "మీ దేవూరండీ."

ప్రక్కనున్న పెద్దమనిషి సీతాపతి వంక తేరిపార చూసి నొసలు చిట్లించాడు.

రమ చెప్పింది. "ప్రస్తుతం వైజాగ్."

సీతాపతి తటాలున అడిగేశాడు. "మీ చెల్లి పేరు ఉమ. మీ తమ్ముడు శ్రీపతి. అవునా ?"

"ఆఁ !" విస్తుపోయారు ఇద్దరమ్మాయిలూ.

"నా పేరు సీతాపతి !"

"అలాగా. సీతాపతిగారు మీరేనన్నమాట. చాలా సంతోషం." ఉమ కిన్నెర కంఠస్వరంలో కోటి రాగాలు పలికినై.

పరస్పర కుశలప్రశ్నలతోను, విశేషాలతోనూ ఆనందాతిరేకంతో మాటల తడబాటుతోనూ గడిచిపోసాగింది కాలం. మాటల మధ్యలో చెప్పింది ఉమ. "మా అక్కయ్యకు వివాహం నిశ్చయమైంది. మరో నెల్లో ముహూర్తాలు పెట్టించవచ్చు."

"అలాగా, చాలా సంతోషం." అన్నాడు సీతాపతి.

"ఇంతకంటే సంతోషిస్తారు మరో వార్త వింటే. మా అన్నయ్య కూడా గృహస్థు కావాలనుకుంటున్నాడు. ఆలశ్యమలా మీరా అమ్మాయిని చూసి ఒ. కే. అనటమే."

"ఐ. సీ. ఎవరా అమ్మాయి ?"

"ఒక పోస్ట్ గ్రాడ్యుయేట్. రేపు మా అక్కయ్య పెళ్ళికి వచ్చినప్పుడు చూద్దురు గాని."

"ఉమా, ఏమిటే ఆ వాగుడు ....?" రమ విసుగ్గా చూసింది.

రైలు స్టేషన్లో ఆగింది.

"వస్తామండీ" అంటూ లేచారు ఉమ, రమ. సీతాపతి ఉమ కళ్ళల్లోకి చూస్తూ "మంచిది" అన్నాడు. బేగ్ తీసుకుని రమ ముందు నడుస్తుంటే, మందగమనంతో ఆమె ననుసరించింది ఉమ. వాళ్ళ వెనగ్గా నడిచేడు సీతాపతి. తనంటే శ్రీపతికున్న గౌరవం, అతడ్ని ముగ్ధుడ్ని చేసింది.

కంపార్ట్మెంటు తలుపు దగ్గర వెనక్కు తిరిగింది రమ. "రా, ఉమా!" అంటూ ఆమె చెయ్యి పుచ్చుకుని క్రిందికి దిగింది.

గుండె గుబగుబలాడింది సీతాపతికి ! ఆశ్చర్యం గొంతులో కొట్టుకులాడ, ఆతృత కళ్ళల్లో చలించసాగింది !!

ఇద్దరూ ప్లాట్‌ఫారంమీదికి దిగి నిలబడ్డారు.


గేటులో నిలబడిన సీతాపతి ఎండిన పెదవుల్ని తడుపుకుంటూ "అయితే.... ఉమ ...." అన్నాడు. రమ వైపు ప్రశ్నార్థకంగా చూస్తూ.

"అవును. నా చెల్లి ప్రకృతి సౌందర్యాన్ని చూసే అదృష్టానికి నోచుకోలేదు" అంటూ ముందుకు సాగింది రమ.

సీతాపతి నిస్తబ్ధు డయ్యేడు.

* * *

'చూపు లేకుంటే నేం, నా ఉమ ముఖంలోని వర్చస్సు నా జీవన గమనానికి కరదీపిక—' సీతాపతి తన డైరీలో మే ఏడవ తారీఖుని పచ్చ సిరాతో సున్నా చుట్టి వ్రాసుకున్నాడు. ●



"చెంపకున్న చెప్పు డిజైను చాలా బావుందిరోయ్!"